ఉగాది కొంటెకథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

# రాధా మాధవీయం



అత్తరు పరిమళాన్ని ఆస్వాదిస్తూ కవరులోని గ్రీటింగ్ కార్డు తీశాను. యమునాతీరంలో మాధవుని సమాగమం కోసం ఎదురు తెన్నులు చూస్తున్న విరహిణి రాధను రమణీయంగా చిత్రించిన ఆ కళానైపుణ్యం నన్ను ఎంతగానో ముగ్ధుణ్ని చేసింది. కార్డు తిప్పి చూశాను. 'ప్రియమైన మాధవ్‌గారికి ఉగాది శుభాకాంక్షలతో అభిమాని రాధ'. అవి అందంగా రాయబడి ఉన్న ఆ అక్షరాలు సైతం నన్ను ఎంతో ఆకట్టుకున్నాయి. 'అక్షరాలే ఇంత అందంగా ఉన్నాయి... మనిషెంత అందంగా ఉంటుందో? నాకెందుకో రాధని చూడాలని ఈ మధ్య పదే పదే అనిపిస్తోంది. కాని

ఎం.వి.జి.ఎస్.మూర్తి


అడ్రస్సే తెలియదు. దాదాపు ఐదేళ్ళుగా ఆమె నాకు ఉత్తరాలు రాస్తోంది. ఆ లేఖలను చూసినప్పుడల్లా భావస్పందన కలుగుతుంది నాలో. ఏవేవో ఊహలు చెలరేగుతాయి. మనసంతా రాధ చుట్టే పరిభ్రమిస్తుంటుంది. విశ్వనాథవారి చెలికి న్నెరతోనో, బాపిరాజు శశికళతోనో రాధని పోల్చుకుని పరవశించిపోతుంటాను. ఏ కొండకోన ల్లోనో, సుందరవనాలలోనో రాధతో విహరిస్తున్న ట్లు పసిడికలలు కంటుంటాను.

ప్రతి ఫెస్టివల్‌కీ ప్రేమగా గ్రీటింగ్స్ పంపుతుంటుంది రాధ నాకు. నేను కూడా పంపిద్దామంటే చిరునామా ఉంటేగా! 'ఎందుకో ఇలా అడ్రస్ చెప్పకుండా వేధిస్తోంది ఈ రాధ నన్ను!' అనుకుంటాను చిరుకోపంగా. మళ్ళీ అంతలోనే అనిపిస్తుంది. 'పాపం ఏ కష్టడీలో పెరుగుతోందో... ఆడపిల్లకదా.... ఆ మాత్రం జాగ్రత్త పడటంలో తప్పులేదు... ఒకవేళ రాధకి

## పట్టించుకోరే...?

నాలుగు రోజుల్నుండి వర్షం ఇల్లంతా కురిసిపో తుంటే ఏమీ పట్టించుకోని ఇంటి ఓనర్ని ఆ ఇంట్లో అద్దెకున్న వ్యక్తి నిలదీసాడు. "ఏమిటండీ ఇల్లంతా కారిపోతోంది. గోడలు చూస్తే రేపోమా పో కూలిపోయేలా ఉన్నాయి. వర్షం విడవకుండా ఉంది. ఎన్నిరోజులిలా?" అన్నాడు కోపంగా. దానికా ఓనరు చిద్విలాసంగా "బాగుందబ్బాయ్ ఈ వర్షం ఎన్ని రోజులుంటుందో నాకు తెలిస్తే కదా నీకు చెప్పడానికి, అది చెప్పడానికి నేనేమైనా వాతావరణ పరిశోధకుణ్ణా చెప్పు" అన్నాడు.

మొగలి లక్ష్మీదేవి,
కాకినాడ.




పెళ్ళైవుండదుకదా... పెళ్ళైన ఆడపిల్లైతే అంత ఇదిగా ఉత్తరాలు రాస్తుందేమిటీ నాకు...! ఎందుకు రాయకూడదు? మొగుడు శాడిస్ట్ వెధవేమో... ఇష్టంలేని మొగుడితో బలవంతపు కాపురాలు చేసే ఆడవాళ్ళిలాగే బిహేవ్ చేస్తారు'

రాధ నన్ను చాలా గాఢంగా ప్రేమిస్తోందని, ఏదో ఒక రోజు నన్ను చూడటానికి వచ్చి తనకోరికను వెల్లడించుకుంటుందని నాకెందుకో బాగా అనిపిస్తోంది. రాధ రాసిన ఉత్తరాలు పదిలంగా దాచుకుని అప్పుడప్పుడూ చదువుకుంటుంటాను. నా రచనలు తననెంతో ఆకట్టుకుంటున్నాయని, కొన్ని కొన్ని ప్రేమ కథాంశాలు— ప్లాట్లు ఇచ్చి వీలైతే వాటి గురించి కథలు, నవలలు రాయమని రాస్తుంటుంది. ఒక రకంగా నా ప్రతి రచనకూ రాధ ఇన్స్పిరేషనే కారణమేమో అనిపిస్తోందిప్పుడు.

ఒకసారి రాధ రాసిన ఉత్తరం మా శ్రీమతి కంట్లో పడింది. నా 'ప్రణయపిపాసి' నవల చదివి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ రాసిన ఉత్తరం అది. ఆ నవలలో నేను చేసిన శృంగార వర్ణనలు తనకెంతో నచ్చాయని రాసింది. డియర్ మధూ! అని సంబోధిస్తూ రాసిన ఆ ఉత్తరాన్ని (మా శ్రీమతి దృష్టిలో ప్రేమలేఖ) చూసి శ్రీమతి చిందులు తొక్కింది. "ఛీ.... ఛీ... ఇదసలు ఆడదేనా... ప్రణయాలు.. ప్రేమలూ అంటూ మీరు రాసే పిచ్చి రాతలకి ఇది మరీ పెచ్చరిల్లిపోతున్నట్టుంది" అంటూ ఎగిరిపడింది. శ్రీమతి నోరు తెరిచిందంటే నా నోరు మూత పడాల్సిందే... నేనూ నోరు తెరిచానంటే మరీ రాద్ధాంతం చేసేస్తుంది. అందుకే మౌనంగా ఉండిపోయాను.

"ఏమిటి.. మాట్లాడరూ....? దీన్నే మానసిక వ్యభిచారమంటారు.. డియర్ మధూ'.. అంటూ ఆ ఉత్తరాలు.. అదీను... ఇంకోసారి ఇటువంటి ఉత్తరాలు నాకంటబడ్డాయంటే ఊరుకునేది లేదు. కాస్త అదుపులో పెట్టండి దాన్ని" అంది.

"ఆ అమ్మాయి అడ్రస్సే నాకు తెలీదు శ్రీమతీ!" అని నేనెంత మొత్తుకున్నా వినకుండా ఆ రోజల్లా సాధిస్తూనే ఉంది.

"ఆ అమ్మాయి అడ్రస్సే నాకు తెలీదు శ్రీమతీ!" అని నేనెంత మొత్తుకున్నా వినకుండా ఆరోజల్లా సాధిస్తూనే ఉంది.

* * *

రోజులు గడిచిపోతున్నాయి. అప్పుడో ఉత్తరం, అప్పుడో ఉత్తరం రాస్తూనే ఉంది రాధ. రాధ గురించిన మధురబాధతో తల్లడిల్లిపోతున్నాను లోలోపలే. అప్పుడప్పుడూ నామీద నాకే అసహ్యం కలుగుతుంటుంది. 'ఛ... ఒక రచయితనయ్యుండి కేవలం ఓ అభిమాని గురించి ఇలా అయిపోవడం ఎంత తప్పు... నాకీ మానసిక దౌర్బల్యమేమిటి!' అనుకుంటాను. కానీ నాకు తెలీకుండానే నా ఆలోచనలన్నీ రాధమీదకు పోతుంటాయి మళ్ళీ.

నా కలల్లోకి వచ్చి నన్నుక్కిరి బిక్కిరి చేసే రాధ తలపు నాకో అనిర్వచనీయమైన అనుభూతి! రాధ నన్ను తన కౌగిలిలోకి తీసుకుని పరవశింపజేసిన మధురస్వప్నాలెన్నో...

కలలరాణి రాధ గురించి నా ఆలోచనలు ఇలా సాగిపోతూనే ఉన్నాయి. నా ప్రతి రచనలోనూ హీరోయిన్ రాధే ఇప్పుడు. హీరో పేరు కూడా మనదే అనుకోండి. నా కథలు, నవలలన్నీ రాధామాధవుల ప్రణయం చుట్టూ తిరుగుతున్నాయి. నేను కాగితం మీద పెన్నుపెడితే ప్రేమకథ తప్ప రావడంలేదు. వీక్‌నెస్‌ని దూరం చేసుకోలేక వాటినే రాసుకుంటూ తృప్తి పడుతున్నాను. రాధ తన అభిమానాన్ని రంగరించి లేఖలు కురిపిస్తూనే ఉంది. నాలోని అణువణువూ రాధ పొందుకోసం పరితపిస్తోంది ఆ లేఖలను చదువుతోంటే.

> ‘‘నేనేనండీ మీ అభిమాని రాధను’’ అన్నాడు చిరునవ్వుతో నావైపు ఆరాధనగా

ఓ రోజు నాకో టెలిగ్రాం వచ్చింది.

‘రాధ కమింగ్ టుమారో ఎట్ 8 ఎ.ఎమ్’ అని ఉంది. అందులో శ్రీమతి కూడా పుట్టింటికి వెళ్లడంతో నా ఆనందానికి పట్టపగ్గాల్లేకుండా పోయాయి. రాధ వస్నిలా అనుగ్రహిస్తున్నందుకు స్వర్గభోగాలనుభవించబోతున్నంత సంబరంగా ఉంది నాకు. ఆఫీసుకు మూడు రోజులు సెలవు పారేసి వచ్చాను.

* * *

ఆరోజు ఉదయమే స్నానం, వగైరా ముగించుకుని ఏడింటికల్లా నీట్‌గా ముస్తాబై వరండాలో కూర్చుని మాగజైన్ తిరగేస్తూ కూర్చున్నాను. మరో గంటలో రాబోతున్న రాధ తలపులతో నా మనసంతా అవ్యక్త మధురిమతో నిండిపోయింది. మనసు పుస్తకంలో నిలవటంలేదు. వళ్లంతా కళ్ళు చేసుకుని వీధిగేటు వైపు చూస్తుండిపోయాను.

రిక్షావచ్చి ఆగింది తొంగిచూశాను. రాధకాదు, ఎవరో పెద్దాయన. రిక్షాదిగి చిల్లరతీసి ఇస్తున్నాడు ‘ఎవరో ఇక్కడెందుకు దిగాడో’ అనుకుంటూ గేటు దగ్గిరకు నడిచాను.

‘రైటర్ మాధవరావుగారిల్లిదేనాండీ?’ అడుగుతూ గేటుతీసుకుని వచ్చాడాయన.

‘‘అవును రండి..మీరు!?’’

‘‘నేనేనండీ... మీ అభిమాని రాధను’’ అన్నాడు చిరునవ్వుతో నావైపు ఆరాధనగా చూస్తూ.

నివ్వెరపోయాను.

‘‘మీ బహుమతి పొందిన కథ ‘ప్రేమలోకం’ చదివాను. ఎంత అద్భుతంగా రాశారండీ...! రియల్లీ యూ ఆర్ ఎ గ్రేట్ రైటర్... ఈ రాధాకృష్ణ మూర్తిగాడికి ఇన్నాళ్లికి మిమ్మల్ని చూసే భాగ్యం కలిగింది’’ అంటూ గలగలా మాట్లాడుతూ ఈజీ చైర్‌లో సుఖాసీనుడైన రాధాకృష్ణమూర్తిగారిని అవాక్కై చూస్తుండిపోయాను.

# శాంతి



నీళ్లలానో
పొదుగులోని పాలలానో
ఎండకు మెరిసే కత్తి కొసల
మెరుపులానో
స్వచ్ఛంగా తళ తళగా
జనం కదిలిపోతుంటారు
జనం సాదా సీదాగా బతికేస్తుంటారు
యుద్ధానికి ముందు
గడ్డకట్టిన ప్రశాంతతే అంతటా
వుండుండీ
ఓ ఆకు గల గల కొట్టుకుంటుంది
ఎక్కడి నుండో రాయి వచ్చి పడుతుంది
సమూహం వేడెక్కుతుంది
ఐక్యత— క్యారం బోర్డు కాయిన్స్‌లా
చెల్లా చెదరౌతుంది
తను పెట్టిన గుడ్లను తన కళ్లముందే
మింగుతోన్న పామును చూస్తూ
బిక్కు బిక్కుమనే నిస్సహాయ కాకిలాగే
ప్రశాంతత
యుద్ధప్రాతిపదికమీద చర్యలు
సైకొంటుంది యంత్రాంగం
అంతా సర్దుకుంటుంది
గాయానికిచ్చిన మలాంఅయిపోవస్తుంది
మళ్లీ ఏమూలో తుపాకి శబ్దం
తిరిగి కల్లోలం
మళ్లీ యంత్రాంగం గొంతు సవరించు
కొంటుంది
మామూలు స్థితి ఏర్పడుతుంది
యంత్రాంగం హాయిగా ఊపిరి
పీల్చుకుని కుర్చీలో జారగిలపడుతుంది
మళ్లీ ఒక ఉల్క రాలినట్లు నడిరోడ్డుమీద
హత్య
మళ్లీ యంత్రాంగం సిగరెట్ అంటించి
గట్టిగా ఓ దమ్ములాగి...
అయ్యో! ప్రపంచ శాంతి
నిద్రలో పుట్టి మెలకువలో చచ్చే ‘కల’
లాంటిదేనా....

—ధాసరాజు రామారావు